తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యపేట | యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
21 జులై 2024
పేజీలు : 08
Follow :

## ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో
# వైద్యం కరువు



**- ముచ్చట్లకు పరిమితమైన డాక్టర్లు - పాము కరిచిన మహిళకి వైద్యం కరువు**

ఖమ్మం జూలై 20 (జనంసాక్షి): ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన బి.వెంకటమ్మ (70) సం" కూలి పనిలో భాగంగా పొలంలో పనికి వెళితే పాము కాటు వేసింది దీంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు ప్రభుత్వా సుపత్రికి తీసుకెళితే ఒపి రాయడానికి సుమారు 15 నిమిషాలు ఆ తరువాత మళ్ళీ లోపలికి వెళితే టెస్టు చేయించుకొని రండి అంటూ ఆ తరువాత ఫైల్ తీసు కొని రండి అంటూ టైం వేస్ట్ చేసిన డాక్టర్లు ముగ్గురు డాక్టర్లు ఒకే చోట కూర్చొని నవ్వుతూ ముచ్చట్లు పెట్టు కుంటూ జోకులు వేసుకుంటూ నవ్వుతున్న వైనం... కనీసం పాము కరిచి నడవలేని

మిగతా 2లో..

## ముందు చూపు లేకుంటే...
# ముప్పే..!



**- పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు**
**- పంచాయతీల్లో లోపించిన పారిశుద్ధ సేవలు**

**చంద్రుగొండ జూలై 21 (జనంసాక్షి):** జ్వరమొస్తే.. జరంతా గోలి వేసుకునే రోజులు కావివీ, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి విష జ్వరాలు కాపు కాసే కాలమిది, ఎలాంటి వ్యాధులైన మొదట జ్వరంతో మొదలై అలసత్వాన్ని చూపితే.. ప్రాణాలను హరిస్థాయి. ప్రతి ఏటా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు పరిసరాల పరిశుభ్రత, పిచ్చి మొక్కల తొలగింపు, దోమల నివారణకు పంచాయతీల వారీగా శుభ్రత పనులను ముమ్మరం చేసేవారు. ఈసారి మండలంలోని 14 పంచాయతీ ల్లో ఎక్కడ కూడా పరిశుద్ధ పనులు చురుకుగా సాగుతున్న దాఖలాలు లేవు, గ్రామాల్లో మురికి నీటి నిల్వలు, చెత్తాచెదారం పేరుకుపోయి ఉండడంతో వర్షాల ధాటికి మరింత అద్వాన

మిగతా 2లో..

## లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూలై 20 జనంసాక్షి :** ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం శనివారం సాయంత్రం 4 గంటలకు 34.90 అడుగులకు చేరినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ కారణంగా 5 లక్షల 89 వేల 743 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతున్నట్లు చెప్పారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటికి రావొద్దని సూచించారు... అత్యవసర సేవలకు 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములకు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు..జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు..భారీ వర్షాలు, గోదావరి వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యవసర సేవలకు 08744-241950, వాట్సప్ నెంబరు 9392919743 సమాచారం ఇవ్వాలని వీడియో, వాట్స్ ఆప్ ద్వారా సమాచారం ఇవ్వాలని చెప్పారు.

# శిశు గృహ సేవలు భేష్



## ఎలాంటి ఆధారం లేని మహిళలకు సఖి స్వధార్ కేంద్రాలు అండగా నిలబడాలి

### మహిళలు ఆర్థికంగా వారికాళ్లపై వాళ్లు నిలబడినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు గౌరవం వస్తుంది

**నల్లగొండ బ్యూరో,జులై 20,(జనంసాక్షి) :** శిశు గృహ,సఖి,స్వధార్ గృహాల పై ఎలాంటి ఆధారం లేని వారికి అండగా ఉంటామనే నమ్మకాన్ని కలిగించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.శిశు గృహ సేవలు బేష్, మహిళలు హార్దికంగా వారి కాళ్లపై వారు నిలబడ్డప్పుడే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలో వున్న బాలసదన్,శిశు గృహ,సఖి,స్వధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా జిల్లా కలెక్టర్ బాలసదనం సందర్శించి అక్కడ ఉన్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కనగల్లు మండలం కురంపల్లికి చెందిన నాలుగో తరగతి చదివే పూజితను తల్లిదండ్రులు బలవంతంగా చదువు మాన్పించగా చదువుకోసం శిశు గృహకు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలుపగా,తక్షణమే కలెక్టర్ స్పందించి మంచి పాఠశాలలో చేర్పిస్తామని,మంచి చదువు చెప్పిస్తామని,భోజనం,బట్టలు ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు.పక్కనే ఉన్న శిశు గృహను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ప్రస్తుతం ఎంతమంది చిన్నారులు శిశు గృహాలు ఉన్నారని..? ప్రతిరోజు డాక్టర్ పరీక్షిస్తున్నారా..?వారికి పాలు,ఇతర సంరక్షణ ఎలా

మిగతా 2లో..

# శిశు గృహ సేవలు భేష్

చేస్తున్నారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.జూలై నెలలో ఎంతమంది పిల్లలు వచ్చారని,ఎంతమందిని ఇప్పటివరకు దత్తత ఇచ్చారని పూర్తి వివరాలను ఆయన అడిగారు.తల్లిదండ్రులు వదిలేసిన పిల్లలు, పెళ్లికాకముందే పుట్టిన చిన్నారులను బయట వదిలివేయకుండా శిశు గృహాకు తీసుకువచ్చి అప్పగించే విధంగా శిశుగృహాపై విస్తృతంగా అవగాహన కల్పించాలని,శిశు గృహ పై మంచి నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.శిశు గృహాకు వచ్చిన పిల్లలను అవసరమైన వారికి దత్తత ఇవ్వడం ద్వారా శిశు గృహ పై నమ్మకం కలుగుతుందని చెప్పారు.పిల్లల విషయంలో ఎలాంటి తప్పు జరగకుండా చూసుకోవాలని అన్నారు.బాలసదన్,శిశు గృహనిర్వహణ పట్ల ఆయన సంతృప్తివ్యక్తం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రకాశం బజార్ లో ఉన్న సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జూలై నెలలో నమోదైన కేసుల వివరాలను అడగగా,28 కేసులు ఇప్పటివరకు నమోదయ్యాయని నిర్వాహకులు తెలిపారు.భార్యా భర్తల తగాదాలు,ఫోక్సో కేసుల వంటివి ఇక్కడకి వస్తున్నాయని తెలుసుకొని సఖి కేంద్రం పనితీరుపై ఆయన స్వయంగా181కాల్ సెంటర్ కు సాధారణ వ్యక్తిలా ఫోన్ చేసి మాట్లాడారు.తనకు సమస్య ఉందని తన సమస్యను నమోదు చేయించేందుకు నల్గొండ జిల్లా సఖి కేంద్రం నంబర్ కు కాల్ కలపాలని సఖి కేంద్రం హెల్ప్ లైన్ నెంబర్ నిర్వాహకులతో కోరగా,వారు జిల్లా కలెక్టర్ కు నల్గొండ జిల్లా సఖి కేంద్రం ఫోన్ నెంబర్ 8682234088 కు ఫోన్ చేసి కనెక్ట్ చేశారు.ఈ విషయంపై ఆయన స్వయంగా మాట్లాడి నిర్ధారించుకున్న అనంతరం సఖి కేంద్రం నల్గొండ నిర్వాహకులతో మాట్లాడుతూ సఖి



కేంద్రంలో నమోదైన కేసుల వివరాలను పరిశీలించారు. అంతేకాక కేసు నమోదు చేసిన కొందరితో ఫోన్లో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న సఖి కేంద్రం ఉందనే భరోసాను కలిగించాలని,ఎలాంటి వారు వచ్చిన మేమున్నామనే నమ్మకం కలిగించాలని తెలిపారు.ఇద్దరు హొంగార్డులు కావాలని సఖి కేంద్రం నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా తక్షణమే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్వధార్ గృహ కేంద్రాన్ని తనిఖీ చేశారు.అక్కడున్న మహిళలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ ఎక్కడినుండి వచ్చారని..? ఏం చేస్తున్నారని..? అడిగారు.ఆయా వృత్తులలో శిక్షణ ఇచ్చిన తర్వాత ఏదైనా పని చూపిస్తే చేసుకోవాని సూచించారు.ఈ కేంద్రం లో డిగ్రీ,ఇంటర్,ఏఎన్ఎం తదితర కోర్సులు చేస్తు మధ్యలో వదిలేసిన వారు ఉండగా,వారి చదువులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని,వారు చదువుకునేందుకు ఫీజులు చెల్లించాలని,ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసిన 3



మహిళలకు ఏ ఎన్ ఎం లు గా ఎక్కడైనా అవకాశం కల్పిస్తామని, అదేవిధంగా పని చేసుకునే వారికి పని కల్పిస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.మహిళలు ఆర్థికంగా వారి కాళ్ళపై వారు నిలబడాలని,అప్పుడే సమాజంలో గుర్తింపు,గౌరవం వస్తాయని అన్నారు.ఈ సందర్భంగా కొందరు టైలరింగ్ బ్యూటిషన్ చేస్తున్నామని తెలుపగా పాఠశాల విద్యార్థుల యూని ఫామ్స్ అప్పగిస్తామని,అలాంటి పనులు చేసుకోవాలని ఆయన సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట ఆయా కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంపిడిఓ రాంరెడ్డి

కొండమల్లేపల్లి జులై 20 జనం సాక్షి :
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడమే కాకుండా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నందున నాణ్యమైన విద్య అందుతుందని కొండమల్లేపల్లి ఎంపిడిఓ రాంరెడ్డి తెలిపారు శనివారం మండల కేంద్రంలోని రాముని గుంట్ల తండాలోగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక



వసతుల కల్పనకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, గ్రామీణ మారుమూల ప్రాంత విద్యార్థులకు క్రమశిక్షణ సమయపాలనతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం తాగునీరు, రన్నింగ్ వాటర్ లేనందున విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రధానోపాధ్యాయులు ఆనంద్ రావు విజ్ఞప్తి మేరకు వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మల్యాద్రిని చరవాణి ద్వారా సంప్రదించి వివరాలు తెలుసుకొని పాఠశాలకు కావలసిన వాటర్ స్థానికంగా ఉన్న బోర్ నుండి ప్రత్యేక పైపులైన్ ద్వారా పాఠశాలకు అందించాలని ఆదేశించారు విద్యార్థుల మరుగు దొడ్లను ఆధునీకరించుటకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిల్ప, శశిధర్, దేవులయ్య, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి డిక్లరేషన్ అమలు చెయ్యాలి

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికు విజ్ఞప్తి - తెలంగాణా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్**

హైదరాబాద్, జులై 20(జనంసాక్షి) తెలంగాణ రోడ్లు,భవనాల, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ మరియు బీసీ ప్రతినిధుల బృందం కలిసి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చెయ్యాలని కోరారు. గత ప్రభుత్వం ఒంటెద్దు పోకడల విధానాల వలన బీసీలు స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యాన్ని భారీగా నష్టపోయారని మంత్రికి గుర్తు చేశారు,కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మెనీ ఫెస్టో లో బీసీల అభ్యున్నతి కోసం



రాహుల్ గాంధీ అభీష్టం మేరకు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కులగనణ జరిపించి బీసీలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్స్, సివిల్స్ కన్స్ట్రక్షన్ లో మరియు మెంటేనేన్స్ లో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ పేరు తో దేశం గర్వించదగ్గ సీనియర్ బీసీ నాయకులు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దారమయ్య చేతులమీదుగా విడుదల చేశారు, కామారెడ్డి డిక్లరేషన్ ను ప్రతిష్టంగా అమలు పరచాలని, తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కలగనణ మొదలు పెట్టాలని కులగనణ పూర్తి అయినా తరువాత స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలి అని గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తి చేయాలి అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని బీసీ ల అభ్యున్నతి కోసం పాటుపడతామని మంత్రి హామీ ఇచ్చారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో నగిరి ప్రవీణ్ కుమార్ పటేల్ ఓయూ విద్యార్థి జేఏసీ కన్వీనర్, ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గిరగాని బిక్షపతి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం, పెంట అజయ్ పటేల్ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు, సాయి కిరణ్, శ్రీనాథ్, నిమ్మల శ్రీనివాస్, కాటం రాజు యాదవ్, ప్రశాంత్, రాజేష్,బీసీ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

### చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

నల్గొండ, జులై 20(జనంసాక్షి) పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థుల పట్ల వివక్షత చూపడం సరికాదన్నారు, ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో రాష్ట్రంలో వివిధ కోర్సులను పూర్తి చేసి ప్రవేశ పరీక్షలు పూర్తయి కౌన్సిలింగ్ చేసే సమయం వచ్చినందున విద్యార్థులు ఒక కళాశాల నుండి మరో కళాశాలకు వెళ్లాలంటే ఒరిజినల్ ధ్రువపత్రాలు తప్పకుండా ఉండాలి, కళాశాల యాజమాన్యాలు పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ తమకు అందలేదని పూర్తిగా చెల్లిస్తేనే ఒరిజినల్ ధృవపత్రాలు ఇస్తామని చెప్తున్నారు, ప్రభుత్వ నుండి ఉపకార వేతనాలు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉన్నత విద్య అందకుండా విద్యార్థుల పట్ల గత ప్రభుత్వం చేసిన విధంగానే ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయొద్దని తక్షణమే నిధులను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.

# ఎస్ఎల్బీసీ,డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి

దేవరకొండ జనం సాక్షి జులై 20

దేవరకొండ,మునుగోడు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం ఎస్ఎల్బీసీ,డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు.శనివారం నాడు దేవరకొండ పట్టణ నిర్మాణ కౌన్సిల్ సమావేశం కామ్రేడ్ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో కామ్రేడ్ నీలా వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన నర్సింహా రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కేవలం కమిషన్ ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద శ్రద్దతో కాలయాపన చేసి నల్లగొండ జిల్లా ప్రాజెక్టు లను గాలికొదిలేసిందని అన్నారు.నక్కలగండి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకొని కూర్చొని పూర్తి చేస్తానన్న మాజీ సీఎం కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో ఎన్నడూ పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో స్వర్గీయ వైఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో సొరంగమార్గం టన్నెల్ పనులు పూర్తి దశలో ఉండగా బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో 10 కిలోమీటర్లు పూర్తి చేయడానికి శ్రద్ద చూపలేదని అన్నారు.ఎస్ఎల్బిసీ, నక్కల గండి ప్రాజెక్టు లను ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావడం శుభ పరిణామమని ప్రజా, రైతు ఆకాంక్షల మేరకు ప్రారంభించిన ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం వీలైనంత త్వరగా పూర్తి చేయాలనీ ఆయన కోరారు.డిండి లిఫ్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వీలైనంత త్వరగా పూర్తిచేయాలని డిండి ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గ





ప్రజలకు సాగు,తాగు నీటినందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, జిల్లా సమితి సభ్యులు వలమల్ల ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు, సహాయ కార్యదర్శులు పగిల్లా బుచ్చయ్య, తోటపల్లి నాగేష్, కౌన్సిల్ సభ్యులు ఎండి మైనొద్దీన్, ఏషామోని మల్లేష్, కందుకూరి శ్రీను, జూలూరి జ్యోతిబస్, లింగంపల్లి వెంకటయ్య,బొడ్డుపల్లి గెల్వయ్య, పుప్పాల గిరిప్రసాద్, పర్వతం శ్రీను,నీలా అనసూయ, పద్మ, జాకీర్, బక్కయ్య తదితరులు ఉన్నారు.

# బీసీ కుల గణన చేపట్టాలి

## -జాజుల శ్రీనివాస్ గౌడ్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

దేశంలో బీసీ కుల గణన జరిగితే ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీలు వస్తారని అందుకే ప్రభుత్వాలు బీసీ కుల గణన చేయడం లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బీసీ కుల గణన సాధన యాత్ర సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.దేశంలో జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు లెక్కలు లేవన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు దక్కాలంటే బీసీలంతా ఐక్యంగా ఒకటవ్వాలని పిలుపునిచ్చారు. దేశంలో కుల గణన చేపడితే 60శాతం పైగా ఉన్న బీసీలే ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఉండాలన్నారు.రాజకీయ పార్టీలు బీసీల లెక్కలు తేలిస్తే జనాభా దామాషా ప్రకారం రావాల్సిన 50శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సి వస్తుందని బీసీల లెక్కలు తీయడం లేదని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీ గణన చేస్తామని ప్రకటించిన బీజేపీ అధికారంలోకి రాగానే మాట మార్చింద న్నారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన బీసీ ప్రధాని బిసి కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా అగ్ర వర్ణాలకు రిజర్వేషన్లు పెట్టిన ఘనత పీఎం నరేంద్రమోడీకే దక్కుతుందన్నారు. ఇప్పటి కైనా కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేసి బీసీలకు సామాజిక న్యాయం జరగేలా చూడాలన్నారు. బీసీ లెక్కలు తీయాలంటే బీసీలంతా ఒకటి కావాలని, బీసీల వాటా ఒక హక్కుగా దక్కాలంటే జెండాలను, పార్టీలను పక్కన పెట్టి పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ్మా, జిల్లా గౌరవ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్, విక్రమ్, శ్యాం, గణేష్ చారి, బాలరాజు, తన్నీరు రాంప్రభు, ఉప్పల మధు, జానయ్య, శేఖర్, విజయకృష్ణ, డేవిడ్ గౌడ్, నాగమణి, చనగాని అంజమ్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్ వాడీల్లో మూడో తరగతి వరకు సమంజసం కాదు

**ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి**

**టిఎస్ యుటిఎఫ్**

నల్గొండ, జులై 20(జనంసాక్షి)

అంగన్ వాడీలను ప్లేస్కూల్స్ గా మార్చి మూడవతరగతి వరకు నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదన సరైంది కాదని, విరమించుకోవాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది. అంగన్ వాడీలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తల్లిదండ్రులు గుర్తించటం లేదని కనుక 1,2,3 తరగతులను అంగన్ వాడీలకు అప్పగించటం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేతకే దోహదపడుతుందని టిఎస్ యుటిఎఫ్ అభిప్రాయపడుతున్నది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిం చాలని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశండిమాండ్ చేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశా లలను సెమీ రెసిడెన్షియల్ గా మార్చాలనే ప్రతిపాదన ఆహ్వానించ తగినదని, ఎంపిక చేసిన పాఠశాలల్లో తరగతికొక టీచరు, సబ్జక్టుకొక టీచరు, ప్రధానోపాధ్యాయులు, తగినంత బోధనేతర సిబ్బంది పాఠశాలలో ఉండేలా చూడాలని టిఎస్ యుటిఎఫ్ సూచించింది.

### లికాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలిలి: లిబిజెపి రాష్ట్ర నాయకురాలు శ్రీలత రెడ్డిలి

నేరేడుచర్ల (జనంసాక్షి)న్యూస్:



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు, హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి చల్ల శ్రీలత రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నేరేడుచర్ల పార్టీ కార్యాలయంలో జరిగిన బిజెపి నేరేడుచర్ల,పాలకవీడు మండల స్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలో ఉన్న 17 సీట్లకు 8 సీట్లను కాంగ్రెస్ పార్టీకి సమానంగా బిజెపిని గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయటంలో జాప్యం చేస్తుందన్నారు.రేషన్ కార్డులు, ఆయుష్మాన్ భారత్, ఫీజు రియంబర్స్మెంట్,రుణమాఫీ, రైతు భరోసా,పునాది పడనీ ఇందిరమ్మ ఇల్లు,కాళేశ్వర ప్రాజెక్టులో అవినీతి, ఫోన్ టాపింగ్ ఆక్రమాలు, విద్యుత్ కొనుగోలు అవినీతి, ధాన్యం కుంభకోణం, గొర్రెల పంపిణీ స్కాము, తదితర అంశాలపై బిజెపి పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు,నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు సంకల మద్ది సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు పార్ధనబోయిన విజయకుమార్, పాలకవీడు మండల అధ్యక్షుడు గుండ్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, నాయకులు బైరెడ్డి బక్కిరెడ్డి, పట్టణ కిషాన్ మోర్చా అధ్యక్షుడు తాళ్ల నరేందర్ రెడ్డి, ఒబిసి మోర్చ మండల అధ్యక్షుడు చింతలచెర్వు సతీష్, అంబటి నాగేశ్వర్ రావు, కాంపెల్లి నారాయణ రెడ్డి,ఆకుల జగతయ్య, నరీ నాయక్,లక్ష్మణ్ నాయక్, నరేందర్ నాయక్, కిషోర్, నాగిరెడ్డి, నాగయ్య,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వార్షికోత్సవ వేడుకలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా బ్యాంక్ ఆఫ్ బరోడా పనిచేస్తుందని సూర్యాపేట బ్రాంచి మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ వార్శికోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని ఆ బ్యాంకు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారులకు బ్యాంక్ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1908 జూలై 20 న ఆవిర్భావించిన బ్యాంక్ 9600ల బ్రాంచిలతో 24 లక్షల కోట్ల వ్యాపారంతో అతి పెద్ద బ్యాంకుల్లో దేశంలో రెండో స్థానంలో ఉందన్నారు.వినియోగదారులకు డిజిటల్ సేవలతో పాటు లోన్‌లు, నిధుల పంపకం, రైతులకు గోల్డ్ లోన్‌లు అందించడంలో రాజీ లేకుండా పని చేస్తుందన్నారు. బిఓబి వరల్డ్ యాప్‌తో ఇంటి వద్దనే అన్ని రకాల సౌకర్యాలను అందిస్తుందన్నారు.డిపాజిట్ రేట్ సీనియర్‌లకు 7.90, మిగతావారికి 7.40 ఇస్తుందన్నారు.బ్యాంకులో సేవింగ్ అకౌంట్స్, పీఎం జన్ ధన్ యోజన కింద జీరో అకౌంట్స్ కూడా అందిస్తున్నామన్నారు. బ్యాంకులో పీఎం సురక్ష, పీఎం జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజన పథకాలు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు గండూరి శంకర్, సింగిరి కొండ రవీందర్, సాత్విక్, బ్యాంక్ ఉద్యోగులు జాన్, మహేష్, రాకేష్, పవన్, హరీష్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.



### వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం...

**-మాజీ మంత్రి ఆర్డీఆర్**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో పర్యటించి, ఆ వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఇక నుండి వారానికి మూడు రోజులు వార్డుల్లో మార్నింగ్ వాక్ చేపట్టనున్నట్లు తెలిపారు.శనివారం విజయవాడ- హైద్రాబాద్ జాతీయ రహదారి నుంచి చింతలచెరువుకు వెళ్లే మార్గంలో ఉన్నటువంటి నాళా పూడిక మట్టిని తొలగించాలని స్థానికులు కోరడంతో ఆ పనులను దగ్గర ఉండి మున్సిపల్ సిబ్బందిచే చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్‌గా బచ్చు పురుషోత్తం



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): శ్రీ వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్ గా బచ్చు పురుషోత్తంను నియమిస్తున్నట్లు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ తనపై నమ్మకంతో శ్రీవాసవి సేవాసమితి జిల్లా కన్వీనర్ గా నియమించి సేవ చేసే అవకాశం కల్పించడాన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన శ్రీ వాసవి సేవా సమితి గౌరవ చైర్మన్, మాజీ రాజ్యసభ ఎంపీ టీజీ వెంకటేష్ ,శ్రీవాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టికి ధన్యవాదాలు తెలిపారు.త్వరలో పూర్తిస్థాయిలో జిల్లా కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.పట్టణ ప్రముఖులతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి

**- బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**



మునగాల, జూలై 20(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, విద్యా సంవత్సరాలు గడుస్తున్నా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడం వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపకార వేతనాలు మంజూరు కావడం లేదని, కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని అన్నారు. పైచదువుల కొరకు సర్టిఫికెట్స్ అవసరం ఉన్నందున వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఫీజు రియంబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టినందున ఆ పథకానికి కట్టుబడి వెంటనే బకాయిలు చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలన్నారు.

## లారీ డి మహిళా మృతి

చిట్యాల జూలై 20(జనం సాక్షి): చిట్యాల పట్టణంలో శుక్రవారం నాడు సంగిశెట్టి సుగుణమ్మ (69) హైదరాబాదు విజయవాడ జాతీయ రహదారి రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొని మృతి చెందడం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారము చిట్యాల పట్టణం సంతోష్ నగర్ కు చెందిన మృతురాలు పట్టణంలో వనిపాకల రోడ్డులో గల తన బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి తన ఇంటికి వెళ్ళు సమయంలో చిట్యాల ఉన్నత పాఠశాల ఎదురుగా కాలినడకన రోడ్డు దాటుచుండగా హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళుతున్న %ఖూ25జ%8139 నెంబరు గల లారీ డ్రైవర్ అతివేగంతో అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి మృతురాలిని ఢీకొట్టగా తీవ్రమైన రక్తపు గాయాలు కాగా చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో నార్కట్పల్లి కామినేని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. మృతురాలు కుమారుడు సంగిశెట్టి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదా బాబు తెలిపారు.

## రైతులందరూ రైతు భీమా దరఖాస్తు చేసుకోండి

**మండల వ్యవసాయ అధికారి వెంకన్న**



కొండమల్లేపల్లి జులై 20 జనంసాక్షి : రైతుల ఆర్థిక సామాజిక భద్రతను నిర్ధారించడానికి, తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగంలోని ఇతర కార్యక్రమాలకు అదనంగా రైతుల సమూహ జీవిత బీమా పథకం రైతు బీమా అమలు చేస్తోందని కొండమల్లేపల్లి మండల వ్యవసాయ అధికారి వెంకన్న తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని రైతు సోదరులందరికీ విజ్ఞప్తి ఏమనగా రైతుబీమా ఈ సంవత్సరం ఆగస్టు14 నుండి కొత్త పాలసీ ప్రారంభం కాబడుతుందని కృషి భీమా పాలసీ 2024 సంవత్సరానికి సంబంధించి మూడు క్లస్టర్లలో రైతుబీమా కొత్త దరఖాస్తులు మండల కేంద్రంలో గల వనసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు వీటికి సంబంధించి ఇంతకు ముందు సంవత్సరాలలో రైతుబీమా దరఖాస్తు చేసుకోనివారు ఎవరైనా ఉంటే దరఖాస్తులను వ్యవసాయ శాఖ అధికారులకు ఇవ్వాలని తెలిపారు అలాగే కొత్తగా 2024 జూన్ 28 వరకు డిజిటల్ సంతకాలు అయిన కొత్త పాసు పుస్తకాలు వచ్చిన రైతులు కూడా దరఖాస్తు చేసుకోగలరని దరఖాస్తు చేసేటపుడు రైతు భీమా దరఖాస్తుతో పాటు రైతు పట్టాదారు పాసు పుస్తకాల జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లుకు ఘనంగా సన్మానం

కొండమల్లేపల్లి జులై 20 జనంసాక్షి : కొండమల్లేపల్లి మండల వైస్ ఎంపిపి గా అయిదు సంవత్సరాల తన పదవి కాలం ముగియడంతో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లను శనివారం తన స్వగ్రామమైన గుమ్మడవల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసినటువంటి సన్మాన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లును గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, అభిమానులు కాసర్ల వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అయిదు సంవత్సరాల తన పదవి కాలంలో వైస్ ఎంపీపీగా గుమ్మడవెల్లి గ్రామ ప్రజలకు ఎన్నో సేవలందించి గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని వారి సేవలు మర్చిపోలేనివని అన్నారు ముఖ్యంగా కరోనా మహమ్మారి విస్తరిస్తున్న సమయంలో గుమ్మడవల్లి గ్రామం తోపాటు మండల ప్రజలకు వైస్ ఎంపిపి గా కాసర్ల వెంకటేశ్వర్లు చేసిన సేవలు సాహసోపేతం అన్నారు తమ ప్రాణాలను తెగించి కరోనా రోగులను పరామర్శించి ధైర్యాన్ని నింపి కరుణ రోగులను ఆదుకున్నారని గుమ్మడవల్లి గ్రామాభివృద్ధిలో రాజీ లేకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు గ్రామ ప్రజలకు యువతకు ఆదర్శంగా నిలిచి గ్రామ అభివృద్ధికి సహకరించారని తెలిపారు రాబోయే రోజుల్లో రాజకీయంగా ఎదిగి ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచ్ ఆదిరాల రాము, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, బకతట్ల వెంకటయ్య, పంగ బలరాం, బొడ్డుపల్లి స్వామి, బొడ్డుపల్లి రామకృష్ణ, అంజయ్య, కొండమీది శంకర్, సైదులు, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడిని టీచర్ అరుంధతి, గ్రామపంచాయతీ సిబ్బంది బొడ్డుపల్లి కలమ్మ, ఆనంద్, ముత్యాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## శిథిలావస్థలో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి

**- తహసీల్దార్ వి. ఆంజనేయులు**

మునగాల, జూలై 20(జనంసాక్షి): గత రెండు రోజులుగా మండలంలో నిరంతరంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు వాగులు కుంటలు నిండే ప్రమాదం ఉన్నందున అందరు జాగ్రత్తగా ఉండాలని మునగాల తహసీల్దార్ వి. ఆంజనేయులు అన్నారు. తాడువాయి గ్రామ శివారులోని గురప్ప వాగును, ముకుందాపురంలోని తిప్పాయికుంట చెరువును ఆయన పరిశీలించారు. అనంతరం ఇటీవల కురుస్తున్న వర్షాలకు మొద్దుల చెరువు నుండి తాడువాయి వాగు వరకు ప్రవహిస్తున్న వర్షపు నీటిని పరిశీలించి ప్రజలకు తగు సూచనలు చేశారు. ముఖ్యంగా శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఎవరు కూడా నివాసం ఉండరాదని, అలాంటి పరిస్థితులు ఎవరికైనా ఉన్నట్లయితే అధికారులకు సమాచారం ఇచ్చినచో వారిని సురక్షితంగా గ్రామపంచాయతీ భవనాలలో గాని కమ్యూనిటీ హాల్, పాఠశాలలలో వసతి కల్పించబడుతుందని తెలిపారు. మండలంలో ఇలాంటి పరిస్థితి ఎవరు ఎదుర్కొన్న వారి వివరాలు వెంటనే తహసీల్దార్ కార్యాలయంలో తెలియచేయాలని కోరారు. ఎన్ఎస్పీ కెనాల్, చెరువులు, కుంటలలో ఈతకు గాని స్నానానికి గాని చేపలు పట్టడానికి గాని ఎవ్వరు వెళ్ళకూడదని హెచ్చరించారు. అంతేకాకుండా వరద నీరు, ప్రవహిస్తున్న రోడ్లు, కల్వర్టులు దాటరాదని, కరెంటు స్తంభాలు ముట్టుకోకూడదని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని కాచుకొని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్, ఆర్ఐ రామారావు, నీటిపారుదల శాఖ ఏఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న గృహజ్యోతి పథకం వర్తించాలి

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య**

మునగాల, జూలై 20(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న గృహ జ్యోతి పథకం, గ్యాస్ సబ్సిడీ వర్తించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గణపవరంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశంలో చందా చంద్రయ్య పాల్గొని మాట్లాడుతూ, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు గ్రామాలలో కొంతమందికి వర్తించకపోవడంతో ఎంపీడీవో ఆఫీసులో మరల ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజాపాలన దరఖాస్తులు చేసుకొని ఏడు నెలలు కావస్తున్నా నేటికీ ఉచిత కరెంటు వర్తించడం లేదని, విద్యుత్తు అధికారులు వినియోగదారుల దగ్గర నుండి బిల్లులు వసూలు చేస్తున్నారని అన్నారు. గ్యాస్ ద్వారా వచ్చే సబ్సిడీని సక్రమంగా వర్తించటం లేదని, వెంటనే సంబంధిత అధికారులు స్పందిస్తూ ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న అర్హులకు గ్రామాలలో మరోసారి క్యాంపులు నిర్వహించి వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చందా వెంకటేశ్వర్లు, మాచిరెడ్డి వెంకట్రెడ్డి వేల్పుల అంజయ్య, గొల్లపూడి కనకయ్య, పగిళ్ల సైదులు, మాజీ సర్పంచ్ చందా నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కోర్టులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి

హుజూర్ నగర్, జులై 20 (జనంసాక్షి):
న్యాయస్థానాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా శనివారం ఆయన హుజూర్ నగర్ న్యాయస్థానాన్ని సందర్శించిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎనిమిది వేలకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నాయని ఆ కేసులను ఒకే ఒక్క న్యాయమూర్తి పరిష్కరించటం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని, అంతేకాకుండా కక్షిదారులకు కాలయాపన జరగడంతో పాటు సత్వర న్యాయం జరగడం సాధ్యం కాదని చెప్పారు. అందువల్ల హుజూర్ నగర్ కు అదనపు జూనియర్ సివిల్ చేసి కోర్టును మంజూరు చేయడం జరిగిందనీ, అయినప్పటికీ పెండింగ్ కేసుల భారం తీవ్రంగా ఉండటంతో మరొక అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరి కొరకు హైకోర్టుకు ప్రతిపాదనలు పంపుతానని తెలిపారు. ఇప్పటికే మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆగస్టు నెలలో హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన తెలిపారు. రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తిగా పూర్తి కాలపు న్యాయమూర్తులను నియమించేందుకు హైకోర్టుకు నివేదిక పంపుతామన్నారు. స్థానిక న్యాయస్థానంలో తాగునీటి సమస్య, సిబ్బంది కొరత తదితర ఇతర కారణాలు తన దృష్టికి వచ్చాయని వాటిని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నూతన న్యాయస్థానాల భవన సముదాయం, న్యాయమూర్తుల నివాస గృహ భవన సముదాయాలు నిర్మాణాల కొరకు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని ఆయన పరిశీలించి వాటి నిర్మాణాల కొరకు అంచనా వ్యయాల నివేదికను అందజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆ నివేదికను హైకోర్టుకు నివేదిస్తామన్నారు. తనకు ఆప్యాయంగా స్వాగతం పలికి తనను ఘనంగా సత్కరించిన బార్ అసోసియేషన్ న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ




శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసుల రవికుమార్, జక్కుల నాగేశ్వరరావు, ఎంఎస్ రాఘవరావు, ధూళిపాళ శ్రీనివాసరావు, కొట్టు సురేష్, కమతం నాగార్జున, వి జి కె మూర్తి, సురేష్, నాయక్, శంకర్ నాయక్, వెంకటేష్ నాయక్, సైదులు, కృష్ణయ్య, మీసాల అంజయ్య, నాగేష్ రాథోడ్, మహిళా న్యాయవాదులు శ్రీనివాసుల రేణుకాదేవి, కోలా రమాదేవి, సుంకరి ప్రదీప్తి, మంత్రిప్రగడ దీపిక, జుట్టుకొండ సంధ్య, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# సంస్థాన్ లో ఘనంగా కర్నె ప్రభాకర్ జన్మదిన వేడుకలు..

సంస్థాన్ నారాయణపురం. జులై 20 జనంసాక్షి.
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక చౌరస్తాలలో బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజకీయా ల్లో ఉన్నత ప్రమాణాలతో నిజాయితీ, నిబద్ధతతో గత మూడు దశాబ్దాలుగా రాజకీయ రంగంలో రాణిస్తూన్న, మన గ్రామ బిడ్డ చట్టసభలకు వెళ్లడం, మన గ్రామానికి గర్వకారణమని..భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని స్థానిక చౌరస్తాలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ఉన్నత పదవులు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచకొండ రవి, సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాములు సాగర్,పాశం కృష్ణ యాదవ్,బోడ్డుపెల్లి గాలయ్య, చిలువేరు ముత్యాలు,మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ,ఉప్పల శ్రీను,రాసాల వేంటకటేష్ సాగర్,చిలువేరు బుగ్గ రాములు, గుండ మల్ల సతీష్, మహిళ నాయకురాలు చింతకింది ఉషా,రాచకొండ గిరి,ఉప్పల అంజయ్య, ఎడ్ల సత్తయ్య ,వినుకొండ శ్రీనుచారీ, మందుగుల సాయి,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గోరటి వెంకన్నకు మాభూమి డా దాశరధి ప్రజా సాహిత్య పురస్కారం

భూదాన్ పోచంపల్లి, జూలై 20(జనం సాక్షి):
దాశరధి శత జయంతి సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్నకు మాభూమి డా?? దాశరధి నెలకొల్పి మొట్ట మొదటి పురస్కారాన్ని ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్న జూలై 22 వ తేదీన జరుగబోయే మహాకవి డా ?? దాశరధి కృష్ణమాచార్య జయంతి వేడుకలో అందజేస్తామని మాభూమి (సాహితీ సాంస్కృతిక వేదిక) సమన్వయకర్త నరసింహ ప్రసాద్ గొర్రెపాటి ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక హాజరవుతారని తెలిపారు. అద్భుతమైన తన మాట, పాట, ఆటలతో ప్రజా చైతన్యం కోసం తన కాలాన్ని, గళాన్ని ఎక్కుపెట్టిన ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్నను ఈ తొలి పురస్కారానికి ఎంపిక చేసినట్లు మాభూమి సాహితి సాంస్కృతిక వేదిక నిర్వాహకులు శనివారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు.




# ముస్లిం సోదరి జరీనా మృతికి సంతాపం తెలిపి ఆర్థిక సాయం..

సంస్థాన్ నారాయణపురం. జూలై 20. జనం సాక్షి.
నారాయణపూర్ మండల కేంద్రంనికీ చెందిన అమన్( ఖజా) భార్య జరీనా అనారోగ్యంతో మృతి చెందింది. వారి మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నయీమ్ షరీఫ్, మాజీ వార్డ్ నెంబర్ ఉప్పరగొని యాదయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు రాత్తిపెల్లి యాదయ్య, అందే యాదయ్య, ఉప్పల రాజయ్య,భూపని బలరాం, రాచకొండ రమేష్ బాబు, ఎండి రహీం షరీఫ్, చిలుకూరి శీను,ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు, సింగం కృష్ణ,కడారి శంకరయ్య, అబ్బు తదితరులు పాల్గొన్నారు.



# కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన

## జెడ్ పి హెచ్ ఎస్ మేళ్లచెరువు ఆవరణలో

మేళ్లచెరువు( జనం సాక్షి న్యూస్)
మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృషి ఫౌండేషన్ చైర్మన్ పోశం నర్సిరెడ్డి, డైరెక్టర్ పోశం వీరారెడ్డి అదేసానుసారం మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దామెర్ల అంజి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు సంబంధిత వ్యాధులు, అనేక రకాల వ్యాధులు వస్తాయని దాని వలన యువత వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు పోశం నర్సిరెడ్డి ని ఆదర్శంగా తీసుకొని అతని లాగా ఉన్నత స్థాయికి చేరుకొని మన గ్రామానికి పాఠశాలకు అనేక సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. మంద రవి మాట్లాడుతూ ఎంతటి బలవంతమైన చిరుత పులి కూడా మాదకద్రవ్యానికి లోనైతే తన బలాన్ని కోల్పోతుందని అదేవిధంగా యువత కూడా మాదకద్రవ్యాలకు అలవాటు పడితే మన దేశ అభివృద్ధి కుంటుపడుతుందని దేనిలోనూ అభివృద్ధిని సాధించలేరని కావున విద్యార్థులందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. కృషి ఫౌండేషన్ మునుముందు ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు డిబేటింగ్ నిర్వహించి వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, నారపరెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం




నల్గొండ, జులై 20(జనంసాక్షి)
ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం బదిలీ చేయుట గురించి షెడ్యూల్ కులముల సంక్షేమ వసతి గృహము (ఏ) కాలేజ్ మహిళా హాస్టల్ నల్గొండ లోకల్ వార్డెన్ గా పనిచేస్తున్నటువంటి ఎస్ రమ్య సుధా విధులు నిర్వహిస్తుంది, ప్రభుత్వ ఉత్తర్ల ప్రకారం బదిలీ కావాల్సి ఉన్నందున బదిలీ కాకుండా టీఎన్జీవోస్ నల్గొండ శాఖలో జిల్లాలో ఒక పదవిని అడు ్డపెట్టుకొని కదలకుండా నలగొండలో లోకల్ 12 సంవత్సరాలుగా ఒకే స్థానంలో పనిచేస్తూ జిల్లా శాఖ పదవిని అడ్డుపెట్టు కొని బదిలీ జరగకుండా నిలుపుదల చేసుకున్నది. ఇది చట్ట విరుద్ధం కేవలం సంఘం జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్య దర్శి కి ఇరువురికి మాత్రమే ఉండడానికి అవకాశం ఉంటుంది, ఆరు సంవత్సరాలు దాటితే ఎవరైనా టీఎన్జీవోస్ నాయకులు అయిన సభ్యులైన తప్పక బదిలీ కావాల్సిం దే వార్డెన్ ఎస్ రమ్య సుధ లిస్టులో స్పాస్ కూడా చూపించి సంఘ సభ్యత అడు ్డపెట్టుకొని నల్గొండలో ఉన్న చోటే ఉండడానికి ప్రయత్నిస్తుంది, ఆమె స్పోజ్ కోట చూపించింది కావున ఆమె భర్త నల్గొండ జిల్లా పరిధిలో పనిచేస్తూ ఉంటే ఆ ప్రాంతానికి వెళ్లవలసి ఉంది అలా వెళ్లకుండా ప్రస్తుతం పని చేస్తున్న అదే స్థానంలో లోకల్ కాలేజ్ హాస్టల్ పని చేయడం చట్ట విరుద్ధం. ఈమధ్య రెండు సంవత్సరాల కాలంలోనే ఆమె భర్త పౌస్ కోట చూపించి కనగల్ మండలంలో స్కూల్ కి రావడం జరిగింది, ఆమె భర్త స్పౌజ్ కోట ఉపయోగించుకున్నందున మరల 2సారి స్పౌజ్ కోట ఉప యోగిం చుకోవడానికి అవకాశం లేనం దున టిఎన్జిజీవో తరపున తప్పుడు సర్టిఫికెట్ ఉపయోగించి గత 12 సంవత్స రాలుగా పనిచేస్తున్న చోట మరలా ఉం దేందుకు వార్డెన్ ఎసరమ్యసుధా ప్రయత్నిస్తున్నారు. ఒకే చోట ఎక్కువ రోజులు పనిచేయడం వలన అవినీతికి పాల్పడంతో పాటు విద్యా ర్థులకు అన్యాయం జరుగుతుంది, గతం లోనే టీఎన్జీవో స్పౌజ్ కోట రెండుసార్లు వినియోగించుకుంది కావున వెంటనే బదిలీ చేయాలి ప్రభుత్వం ఈ రెండు రోజుల క్రితం హైదరాబాదులో షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయం ట్రాన్స్ఫర్ కౌన్సిలింగ్లో నల్గొండ జిల్లాలో 47 మంది వార్డెన్స్ ఉంటే 46 మందిని ట్రాన్స్ఫర్స్ బదిలీ కల్పించి నందున వారితో సమానంగా ఈమెని కూడా 12 సంవత్సరాల లాంగ్ స్టాండ్ అయినందున బదిలీ చేసి సమాన న్యాయం చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం సమర్పి ప్రభుత్వ ఉత్తర్ల ప్రకారం వార్డెన్ ఎస్ రమ్య సుధా వార్డెన్ ని బదిలీ చేయవలసిందిగా మనవి చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ధనావత్ అజయ్ మరియు కుమార్ జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రక్షణేది..?

## ప్రహరీ లేని గురుకుల పాఠశాల

## లోపలికి వచ్చేస్తున్న మూగజీవాలు

## విద్యార్థుల చదువుకు ఆటంకం



దేవరకొండ **(జనంసాక్షి):**
ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అనేక చోట్ల సమస్యలు వెంటాడుతున్నాయి. దేవరకొండ మండలం కామేపల్లి గ్రామంలోని రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన 550 మంది విద్యార్థులు కలిగిన.ఎస్టీ గురుకుల పాఠశాలకు చుట్టు ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రహరీగోడ లేక పోవడంతో పాఠశాల చుట్టూ కంప చెట్లు ,పిచ్చి మొక్కలు మొలిచాయి. దింతో పాములు,విషపురుగులు సంచారం అధికంగా ఉంటుందని, ప్రహరీగోడ లేని పాఠశాల ఊరి బయట ఉండటంతో పాఠశాలల ఆవరణలోకి పశువులు, కుక్కలు,కోళ్లు, రాత్రివేళలో అడవి జంతువులు సైతం వచ్చే అవకాశం ఉందని, ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ప్రహరీలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.ఇదే విజషయమై పాఠశాల ప్రిన్సిపాల్ యెకుల రఘుపతిని వివరణ కోరగా పాతశాలకు ప్రహరీ గోడ లేకపోవడం వాస్తవమే అని, దింతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లితండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తూ విద్యార్థులకు భద్రత లేదని మమల్ని ప్రశ్నిస్తున్నారని అన్నారు.సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసికెళ్లినట్లు పేర్కొన్నారు.

# రుణ మాఫీ పట్ల రైతుల అభిప్రాయ సేకరణ

చింతపల్లి జూలై 20(జనం సాక్షి)
రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే రైతు రుణ మాఫీ పై చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ లో రుణ మాఫీ అయినా రైతుల నుంచి ఏ విధంగా వుందని దేవరకొండ ఏ డీ ఏ శ్రీ లక్ష్మీ, మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి రైతుల నుంచి అభిప్రాయలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణ మాఫీ కింద ఇచ్చిన నిధులను రుణమాఫీ కోసం ఖర్చు పెట్టాలని చెప్పారు..పలువురు రైతుల నుండి రుణ మాఫీ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క రైతులు ప్రభుత్వం రైతు రుణ మాఫీ చేయడం వల్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీలత, రైతులు తదితరులు పాల్గొన్నారు..



## సుప్రీంకోర్టు తీర్పు లోపే పల్లెలో జెండావిష్కరణలు చేయాలి: బొజ్జ చిన్న మాదిగ

నిడమనూర్ జనం సాక్షి జులై 20
ప్రతి పల్లెలో ఎమ్మార్పీఎస్ దిమ్మలు ఏర్పాటు చేసి జెండా పండుగ నిర్వహించాలనీ ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ పిలుపునిచ్చారు.శనివారం మండలంలోని వల్లభ పూరం గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడేలోపే పల్లెల్లో దిమ్మల నిర్మాణం జెండావిష్కరణ నిర్వహించాలని మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు నిడమనూరు మండలంలోని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ దిమ్మల నిర్మాణం జండా ఆవిష్కరణలు జరగాలని ఎమ్మార్పీఎస్ నాయకు లకు పిలుపునిచ్చారు. గత 30 ఏళ్ళుగా అనేక సామాజిక మానవతా ఉద్యమాలతో తెలుగు నేలను పున పాలకుల కుట్రలను చేదిస్తు, ఉద్యమ ద్రోహుల వెన్నుపోట్లను భరిస్తూ, స్వార్థపరుల కల్పించే అడ్డంకులను ఎదుర్కొంటూ ఎమ్మార్పీఎస్ ,ఉద్యమం 30 ఏండ్లుగా సజీవంగా నిలబడిందంటే మంద కృష్ణ మాదిగ సమర్థవంతమైన నాయకత్వమే కారణమని అన్నారు.75 యేండ్ల స్వతంత్ర్య భారతదేశంలో సుదీర్ఘంగా నడుస్తున్న అతి పెద్ద ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ అన్నారు ఇన్ని ఏండ్ల పోరాటంలో మాదిగ జాతికి ఆత్మగౌరవం, అస్థిత్వం, గుర్తింపుతో పాటు మొదటి దశలో



ఎస్సీ వర్గీకరణ సాధించడం ద్వారా 25 వేల ఉద్యోగాలను అందించిందన్నారు.అలాగే మానవతా దృక్పథంతో గుండె జబ్బుల చిన్నారుల కోసం, వికలాంగులు వృద్దులు వితంతువుల కోసం, తెలంగాణ అమరవీరుల కోసం, హత్యలకు అత్యాచారాలకు గురైన మహిళల కోసం ఇలా ఎన్నో పోరాటాలు చేసి వారి సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు. గోవిందు రమణయ్య ఇరుగంటి శ్రీను బోయ రవి బొల్లంపల్లి మైసయ్య ఇరుగంటి లింగయ్య గోవిందు బసవయ్య.., తదితరులు పాల్గొన్నారు.

## పెనుయేలు సంస్థ ఆధ్వర్యంలో ట్రైసైకిళ్ళ అందజేత

మునగాల, జూలై 20 (జనంసాక్షి):
మండల కేంద్రానికి చెందిన ప్రముఖ క్రైస్తవ సంస్థ పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షుడు పాస్టర్ జె జె సామ్యూల్ సన్ ఇద్దరు దివ్యాంగులకు



శనివారం ట్రైసైకిళ్లు అందజేశారు. గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన మోటం లక్ష్మమ్మ, కళ్లెం లచ్చుమ్మలు అనే దివ్యాంగులకు ట్రైసైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా పెనుయేలు సంస్థ అధ్యక్షుడు సామ్యూల్ సన్ మాట్లాడుతూ, పెనుయేలు సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికీ అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో కూడా అనేకమైన సామాజిక కార్యక్రమాలు నిర్వహించి చేదోడు వాదోడుగా ఉండేందుకు పెనుయేలు సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, వెలిదండ గ్రామంలోని ప్రజలు, సంఘస్తులు పెనుయేలు సంస్థ అధ్యక్షుడు సామ్యూల్ సన్ కు, సంస్థ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్లెం ఏలీయా, సుధాకర్, లూకా, రాజు, సుజాత, కవిత తదితరులు పాల్గొన్నారు.



## వరదల ప్రభావానికి దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన ఎంపీడీవో

పినపాక, జులై 20(జనంసాక్షి):
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పినపాక మండలంలో పలు రహదారులతో పాటు పంట పొలాలు జలమయమయ్యాయి. శనివారం పినపాక మండల పరిధిలో గల ఎల్చిరెడ్డిపల్లి, ఉప్పాక, సింగిరెడ్డిపల్లి బయ్యారం గ్రామపంచాయతీలలో పినపాక ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు పర్యటించారు. వరద ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. ఉప్పాక గ్రామంలో చెరువుకు అలుగుతో మార్తా సంపత్ ఇంటి ముందు నుండి యుపిఎస్ పాఠశాల వరకు ప్రవహిస్తున్న ఆరుగురు పరిశీలించారు. ఎల్చిరెడ్డిపల్లి గ్రామంలో డ్రైనేజీ ని పరిశీలించారు. సింగిరెడ్డిపల్లి వెంకటరావుపేట గ్రామంలో పలు రహదారులను పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీలు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## వరద పరిస్థితులపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు..

### - ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్..

బూర్గంపహాడ్ జూలై 20 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- భద్రాచలం గోదావరి వరదలు అంతకంతకు పెరుగుతున్నందున వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలలోనీ సమస్యలు తెలియజేయడానికి ఐటీడీఏ కార్యాలయంలో భారీ వర్షాలు, వరదలు (2024) కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన గ్రామాలలో వరద ముంపునకు గురి అయ్యే ప్రజలు ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని అలాగే గ్రామాలలోని ఎవరైనా ప్రజలు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం 7995268352, సబ్ కలెక్టర్ కార్యాలయం 08743-232444, మరియు 7981219425 వరదల కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయము భద్రాచలం నుండి తెలియజేశారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

**రాజాపేట, జూలై 20 (జనంసాక్షి)**
రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన రైతు నిమ్మల అనంతరెడ్డి (54) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. శనివారం మృతుని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదు ప్రకారం తన వ్యవసాయ భాయి వద్దకు శనివారం రోజు వెళ్లిన అనంతరెడ్డి రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో వెళ్లి చూడగా వ్యవసాయ బాయిలో పడి అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా ఆయన చనిపోయినట్లు తెలిపారు. ఈ విషయంపై ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ దర్యాప్తు చేసి కేసు నమోదు అనంతరం శవాన్ని పోస్టుమార్టం చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.



## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన డి.ఎస్.పి ఆర్ సతీష్.

బూర్గంపహాడ్ జూలై 20 (జనంసాక్షి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లో గోదావరి పరివాహక లోతట్టు ప్రాంతాలైన మోతే, ఇరవండి గ్రామాలను పాల్వంచ డి ఎస్ పి ఆర్ సతీష్ సందర్శించారు. వరద ముంపునకు గురయ్యే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరద సహాయక చర్యలలో భాగంగా గ్రామస్తులతో మాట్లాడుతూ వాగులు వంకలు, పొంగు పొర్లుతున్నాయని మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దని, ప్రజలు సందర్శనకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరం లేకుండా బయట ప్రాంతాలలో తిరగవద్దని ప్రజలను కోరారు. గోదావరి పెరిగేకొద్ది లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేవిదంగా సహకరించాలని స్థానిక మండల ఎస్సైలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్, అదనపు ఎస్ఐ నాగబిక్షం పాల్గొన్నారు.

## వరద ఉధృతిని పరిశీలించి తగు సూచనలు జారీ..

### - జిల్లా పంచాయతీ అధికారి..



బూర్గంపహాడ్ జూలై 20 (జనంసాక్షి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళీ శనివారం ఆకస్మికంగా సందర్శించి, గోదావరి వరద ఉధృతిని, వరదప్రభావిత ప్రాంతాలని పరిశీలించి కార్యదర్శులకు తగు సూచనలు జారీ చేసారు. గోదావరి పరివాహక ప్రాంతాలలోనే కాకుండా ఇతర గ్రామపంచాయితీలలో కూడా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాన్ని దృష్టలో వుంచుకొని గ్రామంలో ఎత్తైన ప్రదేశంలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయటానికై భవనాలను గుర్తించాలని ఆదేశించారు. కార్యదర్శులు అందరూ అందుబాటులో వుండి పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని, త్రాగు నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, గ్రామంలో ప్రజలు కాచి చల్లార్చి వడగట్టిన నీటిని మాత్రమే త్రాగే విధంగా మైకు ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సునీల్ కుమార్, ఆయా పంచాయతీల కార్యదర్శులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకొని గోశాలకు తరలింపు..

### - ఎస్ ఐ. ఈ రాజేష్.

బూర్గంపహాడ్ జూలై 20 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- అక్రమంగా లారీలో తరలిస్తున్న గోవులను బూర్గంపహాడ్ పోలీసులు అదుపులో తీసుకున్నారు. లారీలో మొత్తం 29 గోవులు ఉన్నాయని తెలిపారు. అందులో 20 మగ ఆవులని 9 ఆడ ఆవులనీ తెలిపారు. పోలీసులు పట్టుకున్న ఆవులను సుమారు అర్ధరాత్రి ఒంటిగంట వరకు ఎస్సై రాజేష్, ఎస్సై నాగబిక్షం వారి సిబ్బంది, వెటర్నరీ సిబ్బంది గోవింద రెడ్డి శ్రమించి వాటిని పాల్వంచ అన్నపూర్ణ గోశాలకు అప్పగించారు. గోవులు ఉక్కిరిబిక్కిరి అవుతున్న పరిస్థితి చూసి వాటికి ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా వెంటనే అర్ధరాత్రి సైతం గోశాలకు పంపిన ఎస్సై రాజేష్ కి అదనపు ఎస్సై నాగభిక్షం కీ బజరంగ్దళ్ సభ్యులు, ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.





## సీతారామ రీడిజైన్‌తో రూ.కోట్లు అవినీతి గోదావరి నీళ్లు సింగరేణికి రప్పిస్తా

కారేపల్లి, జూలై20(జనంసాక్షి) :
సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో రీడిజైన్‌లో రూ. కోట్ల అవినీతి జరిగిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ విమర్శించారు. కారేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్‌లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీతారాప్రాజెక్టు రీడిజైన్ పేరుతో రూ.9వేల కోట్లతో కాలువలను తవ్వారన్నారు. వాటిని వినియోగంలోకి తీసుకవస్తూ జూలురుపాడు, ఏన్కూర్, వైరా మండలాలకు ఉపయోగపడే విధంగా వైరా చెరువుకు అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే మూడేండ్లలో కారేపల్లికి సీతారామా నీటిని కారేపల్లికి రప్పిస్తానని హామీ ఇచ్చారు. రుణమాఫీ చరిత్రాత్మకమైనదని అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి మాఫీ అందుతుందన్నారు. ఈ సందర్భంగా భూమి ఉండి పట్టా పాస్ బుక్ లేని రైతులకు రుణమాఫీ చేయాలని కోరుతూ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాలకవర్గం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పట్టా లేని రైతులకు కూడా రుణమాఫీ అయ్యేలా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అంతకు ముందు అనారోగ్యంతో మృతి చెందిన అర్మీజవాన్ తేజావత్ బాలాజీ మృతదేహాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సందర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. పోలంపల్లిలో ఇటివల మృతి చెందిన జర్పుల పీక్లి కుటుంబాన్ని సందర్శించి అమె కుమారుడు జర్పుల ధోనీ ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఎస్టీ సెల్ నాయకులు వాంకుడోత్ గోపాల్, గుగులోత్ భీముడు, యువజన కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరారవు, దారావత్ వినోద్, గుగులోత్ హర్ష, నూనానత్ సాయికిరణ్‌తదితరులు పాల్గొన్నారు.

## సైనిక లాంఛనాలతో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు

### జై జవాన్ అంటూ నినాదాలు

కారేపల్లి, జూలై20(జనంసాక్షి) :
కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాకు చెంది అర్మీ జవాన్ తేజావత్ బాలాజీ అంత్యక్రియలు శనివారం సైనిక లాంచనాలతో జరిపారు. ఆర్మీలో జవాన్‌గా అరుణాచల్ ప్రదేశ్ లోని ఇండో టిబెట్ బోర్డర్ 9వ బెటాలియన్ జనరల్ డ్యూటీ విధులు నిర్వహిస్తున్న తేజావత్ బాలాజీ(39) ఈనెల 10వ తేదిన సెలువుపై భాగ్యనగర్‌తండా వచ్చిన జవాన్ బాలాజీ అనారోగ్యం పాలై ప్లేట్ లేట్ కౌంట్ తగ్గింది. దీంతో హైదరాబాద్ తరలించి చికిత్స నిర్వహిస్తుండగా మృతి చెందాడు. పారామిలిటరీ ఇన్‌స్పెక్టర్ దిలీఫ్‌కుమార్ ఆధ్వర్యంలో బయలుదేరిన జవాన్ బాలాజీ అంతిమయాత్ర ర్యాలీలో మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు హాజరై జై జవాన్ అంటూ నినాదాలు చేశారు. అంత్యక్రియల సమయంలో ఆర్మీ అధికారులు మూడు రౌండ్లు గాలిలోకి కాల్పు జరిపి గౌరవ వందనం సమర్పించారు. మృతదేహాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సందర్శించి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా గాయకుడు నాగేంద్రబాబు పాడి పాట అక్కడి వారిని కంటనీరు పెట్టించింది.





## ఉప్పొంగుతున్న లంకాసాగర్ ప్రాజెక్ట్ ను పరిశీలించిన రాష్ట్ర నాయకులు దయానంద్

పెనుబల్లి, జులై 20(జనంసాక్షి):
పెనుబల్లి మండలపరిధి లోని లంకాసాగర్ ప్రాజెక్ట్ ను శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరిశీలించారు, వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లంకాసాగర్ ప్రాజెక్ట్ లోకిభారీగా వరద నీరు చేరి, ప్రాజెక్ట్ అలుగు ప్రమాద స్థాయిలో పారుతుంది, ఈ సందర్భంగా ప్రాజెక్ట్ లోకి చేరిన వరద నీటిని, అలుగు ను దయానంద్ అధికారులుతో కలిసి ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు, వరద నీటిని ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ, అప్రమత్తంగా ఉండాలని అధికారులకు చూచనలు ఇచ్చారు,ఈ కార్యక్రమం లో నీటి పారుదలశాఖ అధికారులు, పెనుబల్లి మండలకాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, గూడూరు మాధవరెడ్డి,రాజబోయిన కోటేశ్వరావు, పసుమర్తి విశ్వనాథ్, పొట్లపల్లి వెంకటేశ్వరావు, బొర్రాకోటేశ్వరావు, వేంసూరు మండల,లంకాసాగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతునికి కుటుంబానికి ఎమ్మెల్యే బియ్యం వితరణ

కారేపల్లి, జూలై20(జనంసాక్షి) :
కారేపల్లి మండలం సూర్యతండాలో ఇటీవల మృతి చెందిన జర్పుల శంకర్ కుటుంబానికి వైరా ఎమ్మెల్యే క్వింటా బియ్యం వితరణ చేశారు. స్థానిక నాయకులు శంకర్ కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యేకు వివరించటంతో స్పందించిన ఆయన బియ్యంను అందజేశారు. ఈ బియ్యాన్ని సూర్యతండా ఎంపీటీసీ భూక్యా పార్వతి, మాజీ ఎంపీపీ బానోత్ పద్మావతిలు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చందావత్ వినోద్, చందావత్ శంకర్, అంగోత్ రవి, చందావత్ హరిదాస్, ఠాగూర్, జర్పుల రవి, నాగు తదితరుల పాల్గొన్నారు.



## వ్యవసాయ కూలీ రేట్లు పెంపుదలకు ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలకై ఐక్య పోరాటాలకు సిద్ధం కండి..



ఖమ్మం ఆర్సి, జులై20(జనంసాక్షి).
.. వ్యవసాయ కూలీ పనులు రోజురోజుకు తగ్గుతున్న ఈ తరుణంలో ఉన్న పనికి కూడా సరైన వేతనం కూలి అందక పేదలు వ్యవసాయ కూలీలు అనేక ఆర్థిక ఇబ్బందులకు కుటుంబాలు గురవుతున్నాయి మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు చేయడంలో జాప్యం చేస్తున్నది ముందుగా వ్యవసాయ కూలీల నుండి పథకాల అమలు ప్రారంభించాలి అలా జరగకపోగా సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని 150 రోజులు పని కల్పిస్తామని కూలి వేతనం రోజువారీగా 400 ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానం అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బుర్రి ప్రసాద్ ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈరోజు ఖమ్మంలో సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మికుల జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు రెండు రెక్కల ఆస్తిగా చెమట చుక్కలే పెట్టుబడిగా భూమిపై పనిచేస్తూ పంటలు పండిస్తూ సమాజంలో అందరిగా ఆహారాన్ని అందిస్తున్న వ్యవసాయ కూలీలు అర్ధాకలితో జీవిస్తున్నారని వీరి అభివృద్ధికి ప్రభుత్వాలు పథకం ప్రకారం కృషి చేయాలని రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన వ్యవసాయ రంగంలో వివిధ పనులకు వివిధ రేట్లు ప్రకటించింది వాటిని అమలుకై రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ తహసిల్దార్లు ఎంపీడీవోలు గ్రామ కార్యదర్శులు స్థాయిలో అమలయేటట్లు చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు మరోవైపు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కూలీల సంబంధించి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీయం చేస్తూ 100 రోజుల పనిని నేడు 50. 60 రోజులు మాత్రమే పని కల్పిస్తున్నారని రోజు వేతనం కేవలం 150 రూపాయల నుండి 200 మాత్రమే వస్తుందని ఇది ఏ మాత్రం కూలీలకు సరిపోయే వేతనం కాదని కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ?200 పని కల్పిస్తూ రోజుకు 600 చొప్పున కూలి ఇవ్వాలని కేంద్ర బడ్జెట్లో 2,50,000 కోట్లు కేటాయించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు ఉపాధి సమస్యలపై కూలీరేట్ల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాల అమలు చేయాలని కోరుతూ గ్రామస్థాయి చైతన్య పూర్తయిన ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్టు. దశల వారీగా అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాట నిర్వహిస్తున్నట్లు ఈ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం చేసినట్లు వారన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు కౌలు రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాదినేని రమేష్. ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి. సిఐటియు జిల్లా నాయకులు గణపతి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బోడబట్ల సుదర్శన్ మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పగడాల నాగేశ్వరరావు డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సారంగి పాపారావు కెవిపిఎస్ జిల్లా నాయకులు గుమ్మడి బిక్షం సింగరేణి కార్మిక సంఘం నాయకులు



## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన దయానంద్

ఎనుబల్లి, జులై 20(జనం సాక్షి )
సత్తుపల్లి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మాట్టాదయానంద్ శనివారం లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు, సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ మండలాలలోని గ్రామాల వారిగా 393 మంది లబ్ధిదారులకు రూ.1 కోటి 46 లక్షలు రూపాయలు విలువగల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు ద్వారా లబ్ధిదారులకు అందించారు, ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర%శీ% లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాం లోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలు ప్రజలకు అందిస్తూ ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గం లోని 393 మంది లబ్ధిదారులకు ఒకే సారి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రిరేవంత్ రెడ్డి కె దక్కిందని అన్నారు, కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులతో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పులాభిషేకం చేసారు, ఈ కార్యక్రమం లోపెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీనాయకులు సోమరాజు సీతారామారావు, గూడూర మాధవరెడ్డి, పసుమర్తి విశ్వనాథ్, రాజబోయిన కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరావు, బొర్రాకోటేశ్వరావు,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా రెడ్ కలర్ డే

ఖమ్మం ఆర్సి, జులై20(జనంసాక్షి).
ఖమ్మం స్థానిక మామిల్లగూడెం లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులతో రెడ్ కలర్ డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిల్లలందరూ రెడ్ కలర్ దుస్తులు వేసుకొని అందర్నీ ఆకర్షించారు, అంతేకాకుండా రెడ్ కలర్ సంబంధించిన వివిధ వస్తువుల్ని ప్రదర్శించారు, రెడ్ కలర్ కి సంబంధించిన ఆక్టివిటీస్ పిల్లలతో చేయించారు, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలకి కలర్ యొక్క ప్రత్యేకతలు తెలుస్తాయని తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్స్ శ్రీ విద్యా , డీజీఎం చేతన్ , ప్రిన్సిపల్ నీరజ,పిపిటి కోఆర్డినేటర్ గౌతమి, పిపిటి ఇంచార్జ్ గీత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఖమ్మం స్థానిక మామిల్లగూడెం లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులతో రెడ్ కలర్ డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిల్లలందరూ రెడ్ కలర్ దుస్తులు వేసుకొని అందర్నీ ఆకర్షించారు, అంతేకాకుండా రెడ్ కలర్ సంబంధించిన వివిధ వస్తువుల్ని ప్రదర్శించారు, రెడ్ కలర్ కి సంబంధించిన ఆక్టివిటీస్ పిల్లలతో చేయించారు, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలకి కలర్ యొక్క ప్రత్యే కతలు తెలుస్తాయని తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్స్ శ్రీ విద్యా , డీజీఎం చేతన్ , ప్రిన్సిపల్ నీరజ,పిపిటి కోఆర్డినేటర్ గౌతమి, పిపిటి ఇంచార్జ్ గీత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అత్యవసర సమయాలలో తప్ప బయటికి రాకూడదు..

## పోలీసు యంత్రాంగాం పూర్తి అప్రమత్తత..

## అత్యవసర సమయంలోనైనా డయల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలి..

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

మధిర ఆర్.సి జులై20. (జనంసాక్షి)
ం రాష్ట్ర వాతావరణ శాఖ రెండు రోజుల పాటు భారీ వర్షాలు (రెడ్ అలర్ట్) సూచించిన కారణంగా ప్రజలకు ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్ దత్ సూచనల మధిర పోలీసు శాఖ ఎల్లవేళలా అప్రమత్తతతో విధులను నిర్వర్తిస్తుంది. ప్రజలు అత్యవసర సమయాలలో తప్ప బయటకి రాకూడదని టౌన్ ఎస్ఐ సంధ్య తెలిపారు. ఎటువంటి సమస్యలు ఉన్న అత్యవసర సమయంలో డయల్ 100 కు , 24 గంటలు అత్యవసర సమయంలో స్పందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఏదైనా విపత్కర పరిస్థితి వస్తే ప్రజలు స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలన్నారు. ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాలు పడి వరదలు సంభవించినప్పుడు కల్వాట్ల లో, లో బ్రిడ్జిలను, గమనిస్తూ ఉండాలని, బ్రిడ్జిలపై నుండి నీరు ప్రవహించే సమయాలలో ప్రజలు వాటిని దాటకుండా ఉండాలన్నారు,జలాశయాలు, చెరువులు, వాగుల వద్ద మత్స్యకారులు, ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా చూడాలన్నారు.వర్షం భారీగా ఉన్నప్పుడు పొలాలలో రైతులు విద్యుత్



మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకుండా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. చెట్ల కింద, పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల పక్కన ఉండరాదు అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, పిల్లలు పాత భవనాలలో ఉండకుండా పెద్దలు చూడాలని తెలిపారు. వాహనదారులు రోడ్లపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, నీటి ప్రవాహం, వర్షం వల్ల ఏర్పడిన గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని కోరుతున్నట్లు ఆమె తెలిపారు. తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలకు ఎటువంటి నష్టం కలగకుండా మధిర పోలీస్ శాఖ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

కల్లూరు జూలై 20(జనం సాక్షి)
సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు.రైతు సోదరులు ,రైతు కూలీలు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.ముఖ్యంగా చిన్న పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని,పాత ఇళ్ళు,పాత గోడలు,డ్రైనేజీ ,చెరువులు,కరెంట్ స్తంభాలు వైపు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.రైతులు పొలాల్లో కరెంట్ స్తంభాలు ,మోటార్లు



ముట్టుకోవద్దనితెలిపారు.లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ళ నుండి బయటకు రావొద్దని అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ అప్రమత్తంగాఖ ఉండాలని తెలియజేశారు.




# ప్రభుత్వ హామీలను వెంటనే అమలు చేయాలి

## ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి

ఖమ్మం టౌన్, జూలై20(జనంసాక్షి)
ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం ని. 20.7.2024 న సుందరయ్య భవన్ నందు బుగ్గవీటి సరళ అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడుతూ అధికార లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి 2,500 రూపాయలు ఇస్తారని, గ్యాస్ సిలిండర్ 500 లకా ఇస్తామని, ఇండ్లులేని పేరుకు గృహలక్ష్మి పేరుతో 5లక్షలు ఇస్తామని, కళ్యాణమస్తు పథకం. ద్వార వివాహానికి తులం బంగారం, లక్షరూపాయలు ఇస్తామని, బంగారు తల్లి పేరుతో పుట్టిన ప్రతి ఆడ బిడ్డకు ఆర్థిక సహాయం చేస్తామని ఆబ్జెక్ హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అవి తెల్లరేషన్ కార్డుతో లింకుపెట్టి, రేషన్ కార్డ్సు ఇవ్వకుండా, హామీలు అమలు చేయకుండా మహిళల పట్ల నిరక్ష్యం వహిస్తుందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేయాలని రిమాండుచేశారు. లినూటికి 58% మంది మహిళలు పోషకాహారం అందక రక్తంహనతతో భారత పడుతున్నారని కించారు. 42%. పిల్లలు పౌష్టికాహార లోపంతో ఎదుగుదల లేకుండా. ఉన్నారని అన్నారు. ప్రభుత్వం విద్యకు, ఏర్యానికి నిధులు కేటాయించాలని అన్నారు. మహిళలను చైతన్యం చేసేందుకు రాష్ట్ర స్థాయి క్లాసులను కరీంనగర్ జిల్లాలో నిర్వహిస్తున్నామని (26 నుండి 29 వరకు) నాలుగు రోజులు ఉంటాయని అతి జమ ప్రదం చేయలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంయితో జిల్లా ఉపాధ్యక్షురాల్లు మెరుగురమణ, మెహరున్నసా బేగం, పత్తిపాక నాగసులోచన, జిల్లా కమిటీ సభ్యులు కత్తుల అమారావత, భాగం అజిత , బీబీ, ఫంగూర రమ, కుమారి, రజిత, సుమతి, బెల్లంలక్ష్మ సుగుణమ్మ, ఫరద, జన్నెలగడ్డ సునీత, మమ్మ, బొడ్డు పద్మ, వీరమ్మ తదితరులు హాజరయ్యారు.

# భారీ వర్షాలతో అలుగుపడి జలకళతో కల్లూరు పెద్ద చెరువు

## లో లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తున్న వరద నీరు..

## కల్లూరు టు లక్ష్మీపురం రాకపోకలు నిలిపివేసిన అధికారులు

కల్లూరు జూలై 20(జనం సాక్షి):
గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా జల్లులతో కూడిన వర్షాలు పడటంతో మండలంలోని చెరువులకు జలకళ సంతరించుకున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ద్రోణీ ప్రభావంతో గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా ముసురు జల్లులతోపాటు, భారీ వర్షం పడటంతో చెరువుల్లోకి నీరు చేరింది. కల్లూరు పెద్ద చెరువు నీటి సామర్థ్యం నిలువ 14 అడుగులు కాగా కనకగిరి గుట్టల్లో భారీగా కురిసిన వర్షాల వరద తాకిడికి వంకర వాగు ద్వారా పెద్ద చెరువులోకి భారీ స్థాయిలో నీరు చేరడంతో చెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగుపడింది. శనివారం పోలీస్, రెవెన్యూ పంచాయతీరాజ్ , జల వనరుల శాఖ అధికారులు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎల్ రాజేంద్ర గౌడ్, తహసిల్దార్ పులి సాంబశివుడు, ఎండీఓ కే.చంద్రశేఖర్, జలవనరుల శాఖ డీఈ రాజా రత్న కర్, ఎస్సై ఎస్కే. షాకీర్, పంచాయతీ ఈవో కృష్ణారావు కల్లూరు పెద్ద చెరువును సందర్శించారు. పెద్ద చెరువు కట్ట ఎక్కడైనా బలహీనంగా ఉందా.. ఉంటే వాటిని పటిష్ట పరిచేందుకు చర్యలు చేపట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు జల వనరులు శాఖ అధికారులకు సూచించారు. పెద్ద చెరువు అలుగు పొంగి పొర్లటంతో లో లెవెల్ వంతెన పైనుంచి వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తుంది.దీంతో కల్లూరు నుంచి లక్ష్మీపురం , అడవి బోడి మల్లె గ్రామాలకు వెళ్లే ప్రజలు, పంట పొలాలకు వెళ్లే రైతులు రాకపోకలు కొనసాగించ వద్దంటూ అధికారులు హెచ్చరిక జారీ చేశారు.లో లెవెల్ వంతెన వద్ద రహదారికి అడ్డంగా బారికేడ్లు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ అడ్డంపెట్టి రాకపోకలు నిలిపివేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రవహిస్తున్న వాగులు వంకలు చెరువుల అలుగు ప్రాంతంలో ప్రజలు రాకపోకలు కొనసాగించవద్దని సూచించారు.



మండలంలో 88 చెరువులు, కుంటలు ఉన్నాయని, వాటిలో ఇప్పటివరకు సుమారు 30 పైగా చెరువులు అలుగులు పడ్డాయని, మరి కొన్ని చెరువులు ప్రస్తుతం కురుస్తున్న తుఫాను వర్షాలకు ఆలుగులు పడతాయని జల వనరుల శాఖ డి రాజా రత్నాకర్ తెలిపారు. మండలంలోని అన్ని చెరువులకు 70 నుండి 80 శాతం వరకు వర్షపు నీరు చేరిందని తెలిపారు. వర్షాలు పడే అవకాశం ఉంది కాబట్టి పూర్తిస్థాయిలో చెరువులు నిండే అవకాశం ఉందన్నారు.. తుఫాన్ ప్రభావంతో భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ ప్రకటించిందని, ప్రజలు ఎవరు వాగుల వద్దకు, చెరువుల దగ్గరికి వెళ్ళవద్దని అధికారులు ప్రజలకు సూచించారు.

# లయన్స్ క్లబ్ మిత్ర నూతన అధ్యక్షుడిగా కూరెళ్ళ కృష్ణ చారి సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం

**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మిత్ర నూతనం అధ్యక్షుని కూరెళ్ళ కృష్ణ చారి కి ఘన సన్మానం**



దేవరకొండ జనం సాక్షి జులై 20

దేవరకొండ పట్టణంలో లయన్స్ క్లబ్ మిత్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కూరెళ్ళ కృష్ణ చారిని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కూరెళ్ళ కృష్ణ చారి గతం 15 సంవత్సరాల నుండి బీసీ బహుజన సామాజిక ఉద్యమాలలో పోరాటం చేసి ఇంటర్నేషనల్ లయన్స్ మిత్ర గ్రూప్ లో గత రెండు సంవత్సరాలుగా పని చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. అతను సేవలను గుర్తించి జాతీయస్థాయిలో సేవారత్నం అవార్డులు అందించారు. ఇదేవిధంగా ముందు ముందు ప్రజాసేవలో, సామాజిక సేవలో, బీసీ ఉద్యమంలో పాల్గొంటూ అనే రకములైనటువంటి పదవులను పొందుతూ సమాజానికి, సంఘ శ్రేయస్సుకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంకం చంద్రమౌళి, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, చేరుపల్లి జయలక్ష్మి, మునిని సత్యం,గౌరోజు బ్రహ్మాచారి,వనం శ్రీను,ఇరగ దిండ్ల కృష్ణ, కొర్ర కిషన్ నాయక్,సయ్యద్ అజ్మతుల్ల,మోతిలాల్,శ్రీనివాస్ రెడ్డి,వెంకట,పాండు తదితరులు పాల్గొన్నారు.




## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం..

చింతపల్లి జూలై 20(జనం సాక్షి): చింతపల్లి మండలం తక్కల్లపల్లి గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు గ్రామ నాయకులు ఆధ్వర్యం లో శనివారం ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించి.పాఠశాలకు ఉత్తమ సేవలందించిన ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయి రాలుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మా నించారు. గుండ్లపల్లి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయు లందరూ ఉత్తమ సేవలందించి, భవిష్యత్తులోనూ ఉన్నత శిఖరాలకు చేరుకుని, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాఠశా లకు చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్ ,మేతరి యేసు, రామస్వామి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు..

# ముత్తూట్ మని లిమిటెడ్ బ్రాంచ్ ప్రారంభం

## ముఖ్య అతిథిగా మాజీ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి

మర్రిగూడ, జూలై 20, జనం సాక్షి: మర్రిగూడ మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభం అయిన ముత్తూట్ మని లిమిటెడ్ బ్రాంచ్ గోల్డ్ లోన్ సేవలను మండల ప్రజలు వినియోగించుకోవాలని మాజీ నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబెర్ జెడ్ పి టి సి లిపాశం సురేందర్ రెడ్డిలి అన్నారు ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముత్తూట్ మని లిమిటెడ్ బ్రాంచ్ ను ఆయన ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో యువనాయకుడు దామెర భీమనపల్లి మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు, రీజినల్ మెనేజెర్ జీతేందర్ అగర్వాల్, బ్రాంచ్ మేనేజర్ మహ్మద్ ఇబ్రహీం, వినయ్ కుమార్, పందుల పాండు గౌడ్,. గోపి నాయక్, లింగయ్య, నాగరాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.



# నేడే సాయిసన్నిధిలో గురు పౌర్ణమి వేడుకలు...

## గురు పౌర్ణమి వేడుకలకు ముస్తాబవుతున్న సాయిబాబా దేవాలయం



చింతపల్లి జూలై 20(జనం.సాక్షి)

చింతపల్లి మండల కేంద్రంలోని సాయి బాబా దేవాలయం లో గురు పౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ మంచికంటి ధనంజయ తెలిపారు.. ఆయన మాట్లాడుతూ గత 17 సంవత్సరాల క్రితం బాబా మందిరాన్ని నిర్మించుకోవడం జరిగిందన్నారు . ప్రతి సంవత్సరం జులై మాసం లో సాయి సన్నిధి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. . సాయి దేవాలయం హైదరాబాద్ నాగార్జున సాగర్ రహదారి పక్కన ఉన్నది. ఆలయంలో ఉదయం 5.00 లకు : నగరసంకీర్తన మధ్యాహ్నం 1 గంటలకు పూర్ణాహుతి తదుపరి బాబా అన్నప్రసాదం లక్ష పుష్పార్చన (మల్లెలతో) సాయంత్రం సాయినాధుని పల్లకి సేవ చాముండేశ్వరీ గురుదత్తపీఠం నిర్వహాకులు బ్రహ్మ శ్రీ కొడకండ్ల శ్రీరామశరణ్ శర్మ గురూజీ మరియు శ్రీ శివ కిరణ్ గారి ఆధ్వర్యంలో పూజలు డా?సాయి శ్రీనివాస్ సద్గురు తత్వ ప్రచారకులు హిందూ ధర్మం ఛానెల్ ప్రవచకులు గారిచే సమయానుకూలంగా ప్రవచనం సంస్కృతి, సంప్రదాయం, ధార్మిక విషయాలు, విశేషాల సమాహారం సనాతన ధర్మవైభవ ప్రచార, ప్రసారవాహిని నిర్వహించనున్నారు. కావున మండల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ ఛైర్మన్ తెలిపారు.

# మర్రిగూడ ఐకెపి ఏపీఎం పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**విబికే పట్ల అసభ్య పదజాలంతో దూషించడంతో ఫిర్యాదు**

**మహిళలంటే కనీస గౌరవం ఇవ్వని ఏపీఎం**

**జిల్లా అధికారుల ఆలస్త్వమే అధికారికి వరమైంది**

**తక్షణమే అధికారిని విధుల నుంచి తొలగించాలని**

**మహిళ సంఘాల ఆందోళన**

**జనం సాక్షి రిపోర్టర్ కు బెదిరింపులు**




మర్రిగూడ, జూలై 20, జనం సాక్షి:

ఐకెపి ఎపిఎం ప్రభాకర్ పై కొండూరు విబికే మర్రిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది, తన పట్ల అసభ్య పదజాలంతో మాటలు తిడుతూ తనను మానసికంగా వేధిస్తున్నాడని చెయ్యని తప్పులను తనపై ఎత్తిచూపుతూ అందరి ముందు ఒక మహిళను చూడకుండా అవమానపరుస్తున్నాడని మర్రిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది, విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని వెంటనే అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు, గతంలో కూడా మండల సమైక్య అధ్యక్షురాలు కూడా నోటికొచ్చినట్టు తిట్టాడని మహిళలంటే కనీస గౌరవం లేని అధికారి దగ్గర ఎలా పనిచేయాలని ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది, ఈ అధికారికి జిల్లా అధికారులు మద్దతు పలుకుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి, తక్షణమే ఏపీఎంను విధుల నుంచి తొలగించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి, దీనిపై ఏపిఎం ప్రభాకర్ ను జనం సాక్షి రిపోర్టర్ వివరణ అడగగా నిర్లక్ష్యమైన సమాధానం ఇచ్చారు, మీరు ఏమైనా రాసుకోండి నాకు పై అధికారులు అండదండలు ఉన్నాయని ఎవరు ఏమి చేయలేరని నిర్లక్ష్య సమాధానం అందరి ముందు అవమానపరుస్తూ చెప్పారు,